నేడు మెగా రక్తదాన శిబిరం

కల్లూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువారం నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు అర్బన్ కల్లూరు చెన్నమ్మ సర్కిల్‌లో మెగా రక్తదాన శిబిరం ఏర్పటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ అధికారులు తెలిపారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేసి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

సి.బెళగల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం మండల కేంద్రం సి.బెళగల్‌లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. కోడుమూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కెనరా బ్యాంక్ ఎదురుగా ఉన్న పాఠశాల మైదానంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. ఈ మేరకు బుధవారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాట్లను వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, కోడుమూరు జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథరెడ్డి, కోడుమూరు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు రమేష్‌నాయుడు, కోడుమూరు సింగల్‌విండో చైర్మన్ కృష్ణారెడి తదితరులు పరిశీలించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

కె.నాగలాపురంలో వేడుకలు

గూడూరు రూరల్: కె.నాగలాపురంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించనున్నట్లు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు నరసింహారెడ్డి పేర్కొన్నారు. కేక్ కటింగ్‌తో పాటు పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తామన్నారు.

ప్రతి గడపకూ లబ్ధి చేకూరింది



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న నాయకులు

కల్లూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సుపరిపాలనతో రాష్ట్రంలో ప్రతి గడపకూ లబ్ధి చేకూరిందని కల్లూరు అర్బన్ క్లస్టర్–1 అధ్యక్షుడు భీమా శంకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఇన్‌చార్జ్ గోవర్ధన్‌రెడ్డి, మహిళ విభాగం కర్నూలు, అన్నమయ్య జిల్లాల జోనల్ ఇన్‌చార్జ్ (కార్పొరేటర్) గాజుల శ్వేతారెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం కల్లూరు అర్బన్ 31వ వార్డు శరీన్‌నగర్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు జగనన్నే కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వార్డు సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. వారు మాట్లాడుతూ టీడీపీ అసత్యాలను, ఆరోపణలను తిప్పికోట్టాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్టెమ్మ, జయరాముడు, సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, నారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రీ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

- ఆర్డీఓ హరిప్రసాద్

సి.బెళగల్: రీ సర్వే పనులను పకడ్బందీగా చేపట్టాలని కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్ సూచించారు. బుధవారం ఆయన మండలంలోని గుండ్రేవుల గ్రామంలో జగనన్న శాస్వత భూ హక్కు – భూ రక్ష పథక నిర్వహణలో భాగంగా చోటు చేసుకున్న భూ రికార్డుల తప్పులపై డీఐఓఎస్ సుబ్బారెడ్డితో కలిసి విచారణ చేపట్టారు. జిల్లా, మండల రెవెన్యూ అధికారులతో గ్రామానికి చేరుకున్న ఆర్డీఓ స్థానిక గ్రామ సచివాలయ కార్యాలయంలో రైతులతో మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు రీ సర్వేలో తమ భూముల వివరాలు తప్పుగా నమోదవుతున్నాయని, రికార్డులో తక్కువ భూమి నమోదు చేయడం, ఒకే పాసు పుస్తకంలో కొంతమంది రైతులకు హక్కులు కల్పించడం జరుగుతుందని రైతులు ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా రీ సర్వే సమయంలో రైతులు లేకుండానే వీఆర్వో, సర్వేయర్ భూములను సొంతగా కొలతలు పట్టడం, నోటీసులు, పాసు పుస్తకాల పంపిణీలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. స్పందించిన ఆర్డీఓ గ్రామంలో ఐదు రోజుల పాటు ప్రత్యేక రెవెన్యూ సదస్సును నిర్వహించి, భూ సమస్యలు పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రికార్డుల మేరకు సవరణ ఉచితంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తహసీల్దార్ శేషఫణిని ఆదేశించారు. రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తి, మండల సర్వేయర్ నాగభూషణం, వీఆర్వో తిరుపాల్, సర్వే అసిస్టెంట్ మల్లికార్జున, గ్రామ పెద్దలు శ్రీనివాసులు, బజారప్ప తదితరులు ఉన్నారు.



గుండ్రేవులలో రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీఓ హరిప్రసాద్

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన సీఐ

సి.బెళగల్: మండల పరిధిలోని కంబదహాల్, గొల్లలదొడ్డి గ్రామాల్లో బుధవారం కోడుమూరు సీఐ మనుసూరుద్దీన్ పర్యటించారు. ఆయా గ్రామాల్లోని స్కూళ్లలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. వసతులపై ఆరా తీశారు. అదేవిధంగా గొల్లలదొడ్డిలో అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో చేపట్టిన నిర్మాణాల వివరాలను, కోర్టు కేసు అంశాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

కోడుమూరు రూరల్ : అర్హులైన పేదలందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందని ఎంపీడీఓ చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం మండలంలోని కల్లపరి, వర్కూరు గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఏఓ రవిప్రకాష్, ఎస్ఐ శ్రీనివాసులు, ఏఈలు గంగరాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

శాంతిరాంలో ఆధ్యాత్మిక సదస్సు

పాణ్యం : మండల పరిధిలోని నెరవాడ మెట్ట వద్ద ఉన్న శాంతిరాం ఫార్మసీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ మధుసూదన్‌శెట్టి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సదస్సు జరిగింది. ఇస్కాన్ ప్రతినిధులు ప్రజాపతి మహారాజ్ ఒక వ్యక్తి సామాజిక మరియు ఆధ్యాత్మిక ఆలోచనలు సమాజాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో వివరించారు. విద్యార్థుల అంతఃదృష్టి గురించి తెలియజేశారు.

టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే సుధాకర్

కర్నూలు (సిటీ): నగరపాలక సంస్థ పరిధిలోని బాలాజీ నగర్‌లో సచివాలయ కన్వీనర్లు కరీం, ఇర్షాద్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం పాణ్యం, కోడుమూరు ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, డాక్టర్ జరదొడ్డి సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కాసేపు సరదాగా క్రికెట్ ఆడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు విక్రమ్ సింహారెడ్డి, సాంబ శివరావు, కర్నూలు జెడ్పీటీసీ ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' విజయవంతం చేద్దాం

గూడూరు: 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ రాముడు అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం' ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమంపై తహసీల్దార్ వెంకటరమణ, ఎంఈఏ సునీలమ్మలతో కలిసి ఆయన పీఈటీ, పీడీ, పంచాయితీ కార్యదర్శి, మండల ఆర్గ నైజింగ్ కమిటీ మెంబర్స్‌తో సమీక్ష నిర్వహించారు.

కల్లూరు: ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలపై మండల ప్రత్యేక అధికారి, సెట్కూరు సీఈఓ రమణ బుధవారం కల్లూరు మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, పీడీ, పీఈటీలతో సమావేశం నిర్వహించారు.

సమన్వయంతో క్రీడలను విజయవంతం చేయాలి

సి.బెళగల్: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను అన్ని శాఖల అధికారులు సమన్వయంగా వ్యవహరించి విజయవంతం చేయాలని జిల్లా మత్స్యశాఖ డీడీ, మండల ప్రత్యేకాధికారిణి శ్యామల సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులు, హెచ్‌ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, పోలీస్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.

25న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

ఓర్వకల్లు: మండల కేంద్రంలో ఈ నెల 25న రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చేట్ల వందనాలు బుధవారం ఓ ప్రకటలో తెలిపారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని స్థానిక ఏబీఎం చర్చి సంఘస్తుల ఆధ్వర్యంలో నిర్వహించే పోటీల్లో విజేతలకు వరుసగా రూ.35 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.6 వేలు, రూ.4 వేల బహుమతులు అందజేస్తామన్నారు. వివరాలకు 9491412127, 9440508129, 9949140245 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

26న కబడ్డీ పోటీలు

మండలంలోని పూడిచెర్ల గ్రామంలో ఈ నెల 26వ తేదీన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు తెలిపారు. విజేతలైన జట్లకు తొలి నాలుగు స్థానాలకు గాను వరుసగా రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు అందజేస్తామన్నారు. రూ.300 ప్రవేశ రుసుం చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 8978723558, 6300897765 సెల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

బాలికలు పౌష్టిహాకారం తీసుకోవాలి

సి.బెళగల్: బాలికలు పౌష్టిహాకారం తీసుకోవాలని విజయ మహిళా మండలి ప్రివెన్షన్ యూనిట్ స్టాఫ్ నాగజ్యోతి సూచించారు. బుధవారం మండల కేంద్రం సి.బెళగల్‌లోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో 8, 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు రెడ్ రిబ్బన్ క్లబ్ కార్యక్రమంలో భాగంగా యుక్త వయసులో శారీరక, మానసిక మార్పులు, సమస్యలపై అవగాహన కల్పించారు. నెసరిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన పద్ధతులను ఆమె వివరించారు. కార్యక్రమంలో ఎస్‌ఏఓ జ్యోతి, విజయ మహిళా మండలి సిబ్బంది బ్రహ్మయ్య, కళావతి, రామలింగమ్మ, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

కల్లూరు: విద్యార్థుల చదువుల కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఎంఈఓ–1 శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో 8వ తరగతి విద్యార్థులకు చెందిన 170 ట్యాబ్‌లను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 వనజకుమారి, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

పాణ్యం : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేయనున్నట్లు ఎంఈఓ కోటయ్య బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి చేతుల మీదుగా ట్యాబ్‌ల పంపిణీ ఉంటుందని చెప్పారు.

తూకాల్లో మోసం చేస్తే కఠిన చర్యలు

కర్నూలు (న్యూటౌన్): వినియోగదారులను తూకాల్లో మోసం చేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని లీగల్ మెట్రాలజీ శాఖ ఇన్‌స్పెక్టర్ పరమేష్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం సిల్వర్ జూబ్లీ కాలేజీలో నేషనల్ కన్జ్యూమర్స్ డే సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వస్తువుల నాణ్యతను పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో వినియోగదారుల ఫోరం సెక్రటరీ శివమోహన్‌రెడి పాల్గొన్నారు.